www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 262 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 11 బుధవారం డిసెంబర్,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 262 | Rangareddy | Editor : Yela.Purushotham | 11,wednesday,December,2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## మేడిపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా గెలిపించండి..

- మేడిపల్లి సర్పంచ్ అభ్యర్థి పొద్దుటూరి మల్లేష్.



మొయినాబాద్..మేడిపల్లి అభివృద్ధి భవిష్యత్ కోసం బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మేడిపల్లి సర్పంచ్ అభ్యర్థిపొద్దుటూరు మల్లేష్ పేర్కొన్నారు బుధవారము మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పొద్దుటూరి మల్లేష్ నాయకులు గ్రామస్తులు యువకులు, మహిళలతో కలిసి పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారాలతో పాటు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసేందుకు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు గ్రామంలో సర్పంచ్గా గెలిపిస్తే మేడిపల్లి భవిష్యత్తు కోసం తాను చేసే అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు ప్రతి ఆడపిల్ల పెండ్లికి 55 వేల రూపాయలు గ్రామానికి ఉన్న లింకు రోడ్ల అభివృద్ధి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు విద్యుత్ సమస్యలు లేకుండా పరిష్కరిస్తానని తెలిపారు 100% అక్షరాస్యత గ్రామాన్ని అభివృద్ధి చేసి కృషి చేస్తానన్నారు గ్రామానికి బస్సు సౌకర్యంతో పాటు సిసి రోడ్ల నిర్మాణం అండర్టేజ్ నిర్మాణం వీధిలైట్ల నిర్మాణం సీసీ కెమెరాలు రైతాంగానికి నూతన వ్యవసాయ దిశగా ప్రోత్సహించేందుకు ధనవంతు శాసశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు గ్రామ అభివృద్ధికి చేయుటనిద్దాం పనిచేసే నాయకుడిని ఓటర్లు ఎన్నుకొని పనిచేసే సేవకుడిగా మీలో ఒక కుటుంబ సభ్యునిగా గ్రామ సర్పంచ్ అభ్యర్థి దాడి గుర్తుకు ఓటేసి గెలిపించాలని మొదటి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అభివృద్ధి చేసే వారిని గెలిపించండి

- చిన్న మంగళారం సర్పంచ్ అభ్యర్థి తలారి రాజ్యలక్ష్మి రాజు..



మొయినాబాద్,10 డిసెంబర్ ( నగర నిజం): అభివృద్ధి చేసే నాయకులను గుర్తించి ప్రజలు ఓటు వేసి గెలిపించి గెలిపించాలని చిన్న మంగళారం సర్పంచ్ అభ్యర్థి తలారి రాజ్యలక్ష్మి రాజు అన్నారు బుధవారము మండల పరిధిలోని చిన్న మంగళారం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా నాయకులు మహిళలు యువకులతో కలిసి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి రాజు మాట్లాడుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు యువతరాన్ని ప్రజాసేవ చేసే లక్ష్యం ఉన్న తనను బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు ప్రజా సేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న ఆదరిస్తేనే గ్రామం అభివృద్ధి చేస్తుందని ఆమె అన్నారు ఒకసారి గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ప్రజాసేవ గ్రామాల విద్య లక్ష్యంగా కొనసాగుతానని తెలిపారు చిన్న మంగళారం గ్రామం లో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రజలతోపాటు అందరి తో కలిసి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు ప్రజాసేవే తమ లక్ష్యమని ప్రజలు నా బలగమని తెలిపారు ఆలోచించి ఓటు వేయాలని కోరారు చిన్న మంగళారం సర్పంచ్ అభ్యర్థిగా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తలారి రాజ్యలక్ష్మి రాజును గెలిపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలింగ్ సామాగ్రికి కట్టుదిట్టమైన భద్రత

- ఎస్పీ స్నేహ మెహ్రా






వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 నగర నిజం :వికారాబాద్ జిల్లాలో జరగనున్న మొదటి దశ ఎన్నికల దృష్ట్యా, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా బుధవారం నాడు బొంరాస్‌పేట్ మండలంలోని డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పర్యవేక్షణలో భాగంగా, ఎస్పీ పరిగి డీఎస్పీ శ్రీనివాస్ మరియు కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డిలతో కలిసి ఎన్నికల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలు, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు, రూట్ మొబైల్స్ నిర్వహణ, సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి, మరియు కమ్యూనికేషన్ ప్లాన్‌పై చర్చించారు. పోలీస్ అధికారులకు ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రతి ఒక్క బ్యాలెట్ బాక్స్ మరియు పోలింగ్ సామగ్రి నుండి పోలింగ్ కేంద్రాలకు సురక్షితంగా చేరే వరకు తప్పనిసరిగా ఎస్కార్ట్ కల్పించి పర్యవేక్షించాలని ఆదేశించారు. రూట్ మొబైల్స్ మరియు పెట్రోలింగ్ సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడిన ఎస్పీ బందోబస్తులో అనుమానాస్పద వ్యక్తులు/వస్తువుల పట్ల అప్రమత్తత మరియు అత్యవసర పరిస్థితులలో స్పందించాల్సిన తీరు గురించి ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణకు, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు కట్టుబడి ఉండాలని ఎస్పీ స్పష్టం చేశారు.

# నగరనిజం

# జిల్లా అనుబంధం

## ఎన్నికల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 నగర నిజం :జిల్లాలో జరగబోయే మొదటి దశ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలను పర్యవేక్షించడానికి మరియు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడడానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, పౌరులందరూ ఎటువంటి భయం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో రౌడీ షీటర్లు, సస్పెక్ట్‌లు, మరియు ట్రబుల్ మంగర్‌లందరినీ ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగింది. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, లైసెన్స్ పొందిన తుపాకులు, ఇతర ఆయుధాలను పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేసుకునే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులకు, ప్రభుత్వ ఆస్తులకు, లేదా సాధారణ ప్రజలకు ఎవరైనా ఇబ్బందులు కలిగించినా, భయభ్రాంతులకు గురిచేసినా, చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. అంతేకాకుండా, ఎన్నికలలో అలజడులు సృష్టించాలనే ప్రయత్నం చేసినా, సామాజిక మాధ్యమాలలో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు చేసినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే షీట్ కూడా ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, పోలింగ్ బూత్‌లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్‌లు, కెమెరాలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లడం లేదా వాటితో ఫోటోలు, వీడియోలు చిత్రీకరించడం పూర్తిగా నిషేధం అని తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు ఎటువంటి అనుమానాలు, ఇబ్బందులు లేకుండా ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పోలీస్ అధికారులకు సంపూర్ణంగా సహకరించాలని ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా తెలిపినారు. ఎక్కడైనా అలజడులు లేదా అవాంఛనీయ సంఘటనలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు గమనిస్తే, వెంటనే తమ పరిధిలోని పోలీస్ అధికారులకు లేదా కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని ఎస్పీ కోరారు.

## ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వరంలో 46 వ రోజు నిత్యాఅన్నదానం, పడిపూజ

- అన్నదాత , పడిపూజ ప్రభులు , వెలది శ్యామ్ వాసవి , విరాజ్, వర్ణిక , రుక్మిణి దేవి కుటుంబ సభ్యులు, దంపతులు



మన్సూరాబాద్, డిసెంబర్ 10, (నగరనిజం) మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి, సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్యా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.

# క్రిస్మస్ శోభ: బాలానగర్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10 (నగర నిజం ప్రతినిధి):కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో క్రిస్మస్ పండుగ వాతావరణం ముందుగానే అలుముకుంది. ఉమెన్స్ క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తి భావంతో, ఆనందోత్సాహాలతో క్రీస్తు జన్మోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ వేడుకలు విశేష ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమాన్ని ఉమెన్స్ క్రిస్టియన్ సెల్ సభ్యులు సిస్టర్ మీనా, సునీత, సుకీర్తి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి జాతీయ స్త్రీల ఉద్యమం వ్యవస్థాపకురాలు, ప్రసిద్ధ వాక్యోపదేశకురాలు డా. థెరెసా పాల్ ముఖ్య అతిథిగా హాజరై, క్రిస్మస్ యొక్క ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని వివరించారు. ఆమె మాట్లాడుతూ ు "క్రీస్తు ప్రేమ సందేశం సమాజంలో సౌహార్ద్రాన్ని, మానవతా విలువలను పెంపొందిస్తుంది. ప్రేమ, సేవ, క్షమ అనే మూడు సూత్రాలు మన జీవన విధానంగా మలచుకోవాలి" అని తెలిపారు.

**• చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి**

సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా చిన్నారులు ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలు చేసి అందరి మనసులు దోచుకున్నారు. క్రిస్మస్ థీమ్ ఆధారంగా వారు ధరించిన ప్రత్యేక వేషధారణలు, సంతోషాన్ని ప్రతిబింబించే నృత్యాలు, గీతాలు కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చాయి. హాలులో ప్రతిధ్వనించిన కీర్తనలు, చిన్నారుల నవ్వులు పండుగ వాతావరణాన్ని మరింత బలపరిచాయి.

**• కేక్ కటింగ్‌తో ఉత్సవ శోభ**

యేసుక్రీస్తు జన్మదినాన్ని గుర్తుగా వేదికపై పెద్ద కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఉమెన్స్ క్రిస్టియన్ సెల్ సభ్యులు మరియు పాల్గొన్న క్రైస్తవ సోదర సోదరీమణులు పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రేమ, శాంతి, ఐక్యత పట్ల క్రీస్తు బోధించిన విలువలను అనుసరించాలని పిలుపునిచ్చారు.

**• ప్రజల ఆదరణ విశేషం**

ఈ వేడుకల్లో బాలానగర్ డివిజన్ పరిధిలోని అనేక క్రైస్తవ కుటుంబాలు, యువత, చిన్నారులు పాల్గొన్నారు. స్థానిక పాస్టర్లు విజయ్ బాబు, వైజి. కిషోర్ ఆధ్యాత్మిక ప్రార్థనలు నిర్వహించి, దేవుని ఆశీర్వాదం కోరారు. పాల్గొన్న ప్రతి ఒక్కరు పండుగ వాతావరణంలో ఆనందోత్సాహాలతో తేలియాడారు.క్రైస్తవ సమాజం ఐక్యతను, సేవా భావాన్ని ప్రతిబింబిస్తూ జరిగిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకలు బాలానగర్ ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చాయి. పండుగ వాతావరణం ముందుగానే అలుముకున్న ఈ వేడుకలను స్థానికులు, పాల్గొన్నవారు ఎంతో ఉత్సాహంగా స్వాగతించారు.

# అభివృద్ధి చేసే వారిని గెలిపించండి అమ్దపూర్ సర్పంచ్ అభ్యర్థి మధ్యపాగ కృష్ణ



మొయినాబాద్,10 డిసెంబర్ (నగర నిజం): అభివృద్ధి చేసే నాయకులను గుర్తించి ప్రజలు ఓటు వేసి గెలిపించి గెలిపించాలని అందపూర్ సర్పంచ్ అభ్యర్థి మధ్యపాగ కృష్ణ  అన్నారు బుధవారము మండల పరిధిలోని అండాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా నాయకులు మహిళలు యువకులతో కలిసి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు ఈ సందర్భంగా మధ్యపాగ కృష్ణ మాట్లాడుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు యువతరాన్ని ప్రజాసేవ చేసే లక్ష్యం ఉన్న తనను ఉంగరం  గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు ప్రజా సేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న ఆదరిస్తేనే గ్రామం అభివృద్ధి చేస్తుందని  అన్నారు ఒకసారి గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ప్రజాసేవ గ్రామాల విద్య లక్ష్యంగా కొనసాగుతానని తెలిపారు అమ్దాపూరు గ్రామం లో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రజలతోపాటు అందరి తో కలిసి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు ప్రజాసేవే తమ లక్ష్యమని ప్రజలు నా బలగమని తెలిపారు ఆలోచించి ఓటు వేయాలని కోరారు అమ్దాపుర్ సర్పంచ్ అభ్యర్థిగా ఉంగరం  గుర్తుకు ఓటు వేసి మధ్యపాగ కృష్ణను గెలిపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ మద్దతుదారులకు పట్టం కట్టండి - కొడిగంటి చంద్రారెడ్డి

**• విజ్ఞతతో ఆలోచించి సమర్థులను ఎన్నుకోవాలని ఓటర్లకు చంద్రారెడ్డి సూచన**




రాజేంద్రనగర్,డిసెంబర్ 10(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని వివిధ గ్రామపంచాయతీలకు గురువారంనాడు జరగనున్న ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీ మద్దతుదారులను ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నేత కొడిగంటి చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి సమర్థులకు పట్టం కట్టాలని ఆయన సూచించారు. శంషాబాద్ మండలంలోని 21 గ్రామపంచాయతీలకు గురువారంనాడు తొలివిడత గా ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో గురువారంనాడు జరగబోయే ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీ మద్దతు దారు సర్పంచి అభ్యర్థులతోపాటు వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలని చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున గ్రామాల్లో అధికార పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధులు అధికారంలో ఉంటే గ్రామాల అభివృద్ధి సులభతరం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో అత్యధిక నిధులు తీసుకొచ్చి గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయవచ్చునని కొడిగంటి చంద్రారెడ్డి ప్రజలకు సూచించారు. శంషాబాద్ మండలం లోని 21 గ్రామపంచాయతీల పరిధిలో సర్పంచులు, వార్డు సభ్యులు అధికార పార్టీ మద్దతుదారులు ఉంటేనే గ్రామాలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కచ్చితంగా విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ మద్దతు దారులను గెలిపిస్తారని కొడిగంటి చంద్రారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపిస్తే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గ్రామాల అభివృద్ధి కోసం అత్యధిక నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

# లింగారెడ్డిపేట్ బస్టాప్ హత్య కేసు: నిందితుడు హనుమంతు అరెస్ట్ : తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తూప్రాన్ సర్కిల్  రంగా కృష్ణ




మెదక్ బ్యూరో: నగర నిజం: జిల్లా, తూప్రాన్: లింగారెడ్డిపేట్ బస్టాప్ వద్ద జరిగిన గుర్తుతెలియని వ్యక్తి హత్య కేసును తూప్రాన్ పోలీసులు చేదించారు. తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తూప్రాన్ సర్కిల్  రంగ కృష్ణ మీడియాతో మాట్లాడుతూ నిందితుడు ర్యాపని హనుమంతును అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపించారు.నిందితుడి వివరాలు వెల్లడించిన పోలీసులు పేరు: ర్యాపని హనుమంతు తండ్రి: మాదయ్య వయస్సు: 40 సంవత్సరాలు కులం: వడ్డెర వృత్తి: స్క్రాప్ సేకరణ నివాసం: ధర్మరావ్ పేట్, సదాశివనగర్ మండలం, కామారెడ్డి జిల్లా నేరం వెనుక కారణంహనుమంతు విచారణలో తెలిపిన వివరాల ప్రకారయి కుటుంబ సమస్యలతో ఇబ్బందులు పడుతూ బస్టాప్‌ల వద్దే జీవనం.గత రెండు నెలలుగా తూప్రాన్ ప్రాంతంలో స్క్రాప్ సేకరణ.గత 20 రోజులుగా అదే బస్టాప్ వద్ద ఉన్న గుర్తుతెలియని వ్యక్తి తన స్క్రాప్‌ను దొంగిలిస్తున్నాడని ఆరోపణ.ఇదే కోపంతో హత్యకు పాల్పడినట్లు ఒప్పుకోలు.హత్య ఎలా జరిగింది?మద్యం సేవించి నిద్రిస్తున్న బాధితుడి చేతులు కాళ్లు తాళ్లతో కట్టాడు.కట్టెతో తలకు దెబ్బ కొట్టాడు.చనిపోకపోవడంతో నల్ల తాడుతో గొంతు బిగించి చంపాడు.గుర్తుపట్టకుండా ఉండేందుకు కట్టెలతో తలకు మంట పెట్టాడు.పోలీసుల అప్రమత్తతతో కేసు బహిర్గతంరాత్రి పహారా డ్యూటీలో ఉన్న పోలీసులు అనిల్, ఉమేష్ మంటలు గమనించి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు.సీఐ ఎస్ఐ ప్రశ్నించగా హనుమంతు భయంతో మొత్తం నిజం ఒప్పుకున్నాడు. పోలీసుల చర్య నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు.అవసరమైన సాక్ష్యాలు సేకరించి రిమాండ్‌కు పంపించారు.

# యావా పూర్ సమస్యలను పరిష్కరిస్తా

**• సర్పంచి అభ్యర్థి యంజాల స్వామి**



మెదక్ బ్యూరో: తూప్రాన్ డిసెంబర్ 10( నగర నిజం):::యావపూర్ గ్రామ సర్పంచ్ గా యంజాల స్వామి నీ గెలిపించండి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని యావపూర్ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని సర్పంచ్ అభ్యర్థి యంజాల స్వామి తెలిపారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రభుత్వం నుంచి వచ్చే పెన్షన్లు, పక్క ఇల్లు రుణాలు , ఎలాంటి పక్షపాతం లేకుండా ఇప్పిస్తానని అన్నారు. యావపూర్ గ్రామ యువత తన వెంట ఉన్నారని వారి అండ దండలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రతి వీధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిమెంట్ రోడ్లు కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను చేస్తానని అన్నారు . మెడికల్, వెటర్నరీ క్యాంపులు ఏర్పాటు చేస్తానని ,ప్రతి వీధిలో సిమెంట్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఐమాక్స్ లైట్లు, పారిశుద్ధం పచ్చదనం గ్రామ సుందరి కారణ, యువతకు క్రీడ సామాగ్రి ఇప్పిస్తానని క్రీడలు నిర్వహిస్తానని, ప్రతిభ కనబరిచిన యువతకు ప్రోత్సాహాన్ని ఇస్తానని అన్నారు.  గ్రామానికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి కృషి చేస్తానని ,గతంలో ఎంపీటీసీగా  పనిచేశానని అన్నారు  .గ్రామాన్ని జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని  అన్నారు. తాగునీటి సమస్య లేకుండా త్రాగునీటి సమస్య లేకుండా చూస్తానని, యువతకు ఉద్యోగాలు ఇప్పించడానికి స్పెషల్ క్యాంపు లు ఏర్పాటు చేస్తానని  అన్నారు.

# సికింద్రాబాద్ నియోజకవర్గం ఓటు చోరీ సంతకాల సేకరణ పత్రాలు సమర్పించిన...

**• సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్.**



నగర నిజం, సికింద్రాబాద్, డిసెంబర్ 10 :దేశవ్యాప్తంగా భావి ప్రధాని రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమం లో భాగంగా, సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఓట్ చోరీ సంతకాల సేకరణ పత్రాలను  కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు గాంధీభవన్లో సమర్పించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో  అనిల్, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఉపసర్పంచ్ కారింగుల దేవానంద్ గౌడ్ జన్మదిన వేడుకలు

**• టీడీపీ నేత కారింగుల దేవానంద్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు**









రాజేంద్రనగర్,డిసెంబర్ 10(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని కిషన్ గూడా గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత, ఊటుపల్లి మాజీ ఉపసర్పంచ్ కారింగుల దేవానంద్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు దేవానంద్ గౌడ్ ను కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కిషన్ గూడ  గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత కారింగుల దేవానంద్ గౌడ్ గతంలో ఊటుపల్లి గ్రామ ఉప సర్పంచ్ గా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. అయితే బుధవారం నాడు దేవానంద్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ సీనియర్ నేతలు ఆర్.గణేష్ గుప్తా(శంషాబాద్ మాజీ సర్పంచ్), కొడిగంటి చంద్రారెడ్డి, కాసుల చంద్రశేఖర్ గౌడ్ (మల్కారం సహకార బ్యాంకు మాజీ చైర్మన్), ఎం పరమేష్ (రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేత), బీజేవైఎం రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత శ్రీధర్ యాదవ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్, స్థానిక నేతలు సుధాకర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ తుడుం జగన్, దేవేందర్ గౌడ్, సునీల్ గౌడ్, కొత్తూరు శేఖర్ తదితర నేతలు దేవానంద్ గౌడ్ ను కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవానంద్ గౌడ్ చేత కేక్ కట్ చేయించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. దేవుడి ఆశీస్సులతో దేవానంద్ గౌడ్ నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ఈ సందర్భంగా గణేష్ గుప్తా, కొడిగంటి చంద్రారెడ్డి, కాసుల చంద్రశేఖర్ గౌడ్ (మల్కారం సింగల్ విండో మాజీ చైర్మన్), తో పాటు కొండా పరమేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ తుడుం జగన్, దేవేందర్ గౌడ్ ఆకాంక్షించారు.

**• దేవానంద్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గులాబీ నేతలు**

టీడీపీ నేత దేవానంద్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేతలు కోనమొల్ల శ్రీనివాస్, ఆర్. కే రమేష్, మురళి గౌడ్ తదితర నేతలు సైతం దేవానంద్ గౌడ్ ను ఆయన నివాసంలో కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చేత కేక్ కట్ చేయించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

**• దేవానంద్ కు చిన్ననాటి స్నేహితుల శుభాకాంక్షలు**

ఊటుపల్లి మాజీ ఉపసర్పంచ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చిన్ననాటి స్నేహితులు మామిడిపల్లి కృష్ణారెడ్డి, ధర్మారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కొడిగంటి చంద్రారెడ్డి, కాసుల చంద్రశేఖర్ గౌడ్,తోట లవకుశ రెడ్డి,మంచర్ల శ్రీనివాస్ (సీనియర్ జర్నలిస్ట్), రైల్వే ఇన్స్పెక్టర్ ,మోచి అనిల్ కుమార్,జెల్లపల్లి శ్రీనివాస్, బూనేటి రమేష్ గౌడ్,నారాయణ, సూరజ్ సింగ్, షాద్నగర్ రమేష్, శ్రీధర్, చంద్రయ్య, మధుసూదన్ రెడ్డి (టీచర్), కృష్ణమూర్తి (టీచర్), బండారి అనిల్ కుమార్ (టీచర్), జ్ఞానేశ్వర్ చారి, ఆజం ఖాన్ తదితరులు ఊటుపల్లి మాజీ ఉపసర్పంచ్, సహచర చిన్ననాటి స్నేహితుడు కారింగుల దేవానంద్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలించిన జిల్లా కలెక్టర్




మల్లాపూర్ డిసెంబర్ 10 (నగర నిజం) జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను బుధవారము జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.23 గ్రామాలకు చెందిన సర్పంచ్ లు , వార్డ్ మెంబర్లకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పనితీరు పరిశీలించి. అధికారులకు ఎన్నికల విధులకు సంబంధించి  పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో, మల్లాపూర్ ఎమ్మార్వో , మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడికి వీడ్కోలు పలికేందుకు వెళ్లి తిరిగిరాని లోకాలకు.....

- శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- స్నేహితుడైన సైనికుడిని శంషాబాద్ విమానాశ్రయంలో దింపి వెళ్తూ ఘోర రోడ్డు ప్రమాదానికి గురైన స్నేహితులు
- ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు
- మృతుడు మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన యోగేంధర్ గా గుర్తించిన పోలీసులు
- గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ప్రమాదం



రాజేంద్రనగర్,డిసెంబర్ 10(నగరనిజం ప్రతినిధి):ఆర్మీలో ఉద్యోగం చేస్తున్న స్నేహితుడికి శంషాబాద్ విమానాశ్రయంలో వీడ్కోలు చెప్పి ఇంటికి బయలుదేరిన స్నేహితులు ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.... మరో యువకుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. మృతుడు మహబూబ్నగర్ జిల్లా కు చెందిన బుడగని యోగేంధర్ గా పోలీసులు గుర్తించారు. తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వంతెన పై బుధవారం ఉదయం చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లోని అల్మాయిపల్లి గ్రామానికి చెందిన చెందిన తోక రాఘవేందర్ ఆర్మీలో ఉద్యోగం చేస్తున్నాడు. అయితే సెలవుల కోసం సొంతూరుకు వచ్చిన రాఘవేందర్ విధుల్లో చేరడానికి బుధవారం ఉదయం మహబూబ్నగర్ నుండి శంషాబాద్ విమానాశ్రయానికి బయలుదేరాడు. అయితే అతని తోటి స్నేహితులైన బుడగని యోగేందర్, మహమ్మద్ ముజీబ్ పాషా ఇద్దరూ కలిసి స్నేహితుడైన ఆర్మీ ఉద్యోగి తోక రాఘవేందర్ ను శంషాబాద్ విమానాశ్రయం వద్ద దింపడానికి గాను బుధవారం ఉదయం ద్విచక్ర వాహనంపై శంషాబాద్ విమానాశ్రయానికి బయలుదేరారు. ఈ మేరకు ఆర్మీ ఉద్యోగి రాఘవేందర్ ను శంషాబాద్ విమానాశ్రయంలో దింపిన అనంతరం స్నేహితుడికి వీడ్కోలు చెప్పి ఇంటికి బయలుదేరారు ఇద్దరు యువకులు. అయితే వీరు ప్రయాణిస్తున్న వాహనం శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఫ్లైఓవర్ పైకి రాగానే గుర్తుతెలియని వాహనం వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై వెనకాల కూర్చున్న బుడగని యోగేంధర్ తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. కాగా బైకును నడుపుతున్న మరో యువకుడు తీవ్ర గాయాల తో ఆసుపత్రి పాలయ్యాడు. ఈ ఘటన యువకుడి కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మరోవైపు సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న శంషాబాద్ రూరల్ పోలీసులు.... మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు.

## జీడిపల్లి అభివృద్ధికి నాంది ఎ సర్పంచ్ అభ్యర్థి తాళ్ల పండు గౌడ్ ప్రగతి హామీలు

- ఉంగరం గుర్తుకు ఓటు వేద్దాం ఎ గ్రామ అభివృద్ధి కాపాడుదాం: తాళ్ల పండు గౌడ్
- జీడిపల్లిని మోడల్ గ్రామంగా మార్చుతాం ఎ తాళ్ల పండు గౌడ్ సంకల్పం

మెదక్ బ్యూరో: నగర నిజం: జీడిపల్లి సర్పంచ్ అభ్యర్థి తాళ్ల పండు గౌడ్ ఉంగరం గుర్తుకు మద్దతు ఇవ్వాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు, ఇంకా ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.

- ఆయన ప్రకటించిన ప్రధాన హామీలు:



జీడిపల్లి ఫంక్షనల్ పనుల పూర్తి
పెద్ద చెరువు కట్ట సుందరీకరణ  బతుకమ్మ వేదిక
ఆడపిల్ల పుట్టిన కుటుంబాలకు 5,000 ఆర్థిక సహాయం
డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల
సీసీ రోడ్ల మరమ్మత్తులు
మంచినీటి సరఫరా బలోపేతం
యువతకు గ్రంథాలయాల్లో ఉద్యోగ-స్టడీ మెటీరియల్, ఓపెన్ జిమ్ ఏర్పాటు
స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు
ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల చేరిక
బోర్వెల్ల మరమ్మత్తులు, నీటి సేవా కార్యక్రమాలు
రెగ్యులర్ హెల్త్ క్యాంపులు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలుదేవాలయాల అభివృద్ధి మల్లన్న గుడి స్వంత ఖర్చులతో నిర్మాణం, పెద్దమ్మ గుడికి ?5 లక్షలు గ్రామపంచాయతీ సిబ్బందికి హెల్త్ ఇన్సూరెన్స్చెత్త సేకరణ కోసం డస్ట్బిన్ల ఏర్పాటుప్రతిభావంతులైన యువతకు ప్రోత్సాహకాలు

జీడిపల్లిని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడమే తన లక్ష్యమని తాళ్ల పండు గౌడ్ పేర్కొన్నారు."ఈ నెల 14న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు జరిగే పోలింగ్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి. అభివృద్ధిని కాపాడండి, జీడిపల్లిని ముందుకు తీసుకుపోదాం," అని ఆయన మీడియాతో తెలిపారు.

## గౌతపూర్ లో ఎన్నికల కోడ్ ఉల్లాంఘించిన వారిపై చర్యలు చేపట్టాలి



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 10:::వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం గౌతపూర్ లో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డితో పాటు పార్టీ నాయకులు ఊరేగింపుగా రావడం పట్ల ఆ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన పెద్దలు రాంరెడ్డి, బీజేపీ నాయకులు సాయిరెడ్డి ఇంటి వద్ద ఎమ్మెల్యే రావడంతో.. వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గౌతపూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా జన్నె సృజనకు మద్దతుగా ఎమ్మెల్యే ప్రచారం కోసం వచ్చారనిబిఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.కాసేపటికి ఎమ్మెల్యే గ్రామం నుంచి వెళ్లిపోయారు. ఇక్కడ జరిగిన సంఘటనపై బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సుజాత రాజప్ప గౌడ్ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ర్యాలీతో పాటు దాదాపు ఐదు వందల మందితో సమావేశం జరిపారని విమర్శించారు.మరో వైపు ఎన్నికల కోడ్ ఉల్లాంఘించిన వారిపై చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సుజాత రాజప్ప గౌడ్ డిమాండ్ చేశారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్





హైదరాబాద్, డిసెంబర్ 10, నగర నిజం: తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 42% రిజర్వేషన్ల సాధన కోసం జంతర్ మంతర్ వద్ద మహాధర్నా జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ ధర్నాలో పలు కీలక తీర్మానాలు ఆమోదించబడ్డాయి. సంఘం చేసిన ప్రధాన డిమాండ్లు: బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన 42% బీసీ రిజర్వేషన్ల రెండు బిల్లులను కేంద్రం వెంటనే ఆమోదించి 9వ షెడ్యూల్లో చేర్చాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లులో బీసీ మహిళలకు 50% భాగస్వామ్యం ఇవ్వాలి. కేంద్ర కేబినెట్లో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలి. బీసీ విద్యార్థుల కోసం ఉన్న 10కె ర్యాంక్ సిఏపి విధానాన్ని రద్దు చేసి, వారి పూర్తి ఫీజును ప్రభుత్వం భరించాలి. దేశవ్యాప్తంగా సమగ్ర కులగణనను తక్షణం ప్రారంభించాలి. నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, "తెలంగాణ ఎన్నికలు బీసీలకు నష్టం చేసే పరిస్థితి కనిపిస్తోంది. హైకోర్టు రద్దు చేసిన అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం" అని తెలిపారు. జాతీయ బీసీ మేధావుల సంఘం అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ, దేశంలో బీసీలను పాలకులు, రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర శ్రీహరి గౌడ్, "దేశంలో అత్యధిక జనాభా ఉన్న బీసీలు బాగుపడితేనే దేశం బాగుపడుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లం లింగమూర్తి పటేల్, గిరగాని భిక్షపతి గౌడ్, తవతం సత్యనారాయణ, పెంట అజయ్ పటేల్, ఆది మల్లేశం పటేల్, స్వరూప తదితర నాయకులు పాల్గొన్నారు.

## రంగయ్యపల్లిలో అభివృద్ధికి ఫుట్బాల్ గుర్తుకే మద్దతివ్వండి: మురాడి కవిత వెంకటేష్

- గ్రామాభివృద్ధే లక్ష్యం  మురాడి కవిత వెంకటేష్ హామీల జాబితా ప్రకటింపు
- ప్రజల ఆశీర్వాదమే శక్తి: ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థి విజ్ఞప్తి
- రంగయ్యపల్లి అభివృద్ధి సంకల్పం స్పష్టం చేసిన మురాడి కవిత వెంకటేష్
- డిసెంబర్ 14 పోలింగ్ ఫుట్బాల్ గుర్తుకు మీ ఓటు ఆశీర్వాదం: మురాడి కవిత



**మెదక్ బ్యూరో: నగర నిజం:మనోహరాబాద్: మండలంలోని రంగయ్యపల్లి సర్పంచ్ అభ్యర్థి మురాడి కవిత వెంకటేష్ ప్రజలను కలుసుకుంటూ, "ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి" అని విజ్ఞప్తి చేశారు. గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే పలు కార్యక్రమాలను మీడియాతో వివరించారు.**

- మురాడి కవిత వెంకటేష్ ప్రకటించిన హామీలు:డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల



సీసీ రోడ్ల మరమ్మత్తులు
మంచినీటి సరఫరా బలోపేతం
గ్రామంలో నీటి సమస్య పూర్తిగా పరిష్కారం  5 సంవత్సరాలు ఇంటి ఇంటికి ఉచితంగా మంచినీరు
స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పన
ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా చర్యలు
బోర్వెల్ మరమ్మత్తులు, నీటి సేవా కార్యక్రమాలు
స్వచ్ఛ భారత్ కార్యక్రమాల పురోగతి
రెగ్యులర్ హెల్త్ క్యాంపులు
దేవాలయాల అభివృద్ధి
కులవృత్తులకు ప్రోత్సాహం
చెత్త సేకరణ కోసం డస్ట్బిన్ల ఏర్పాటు
ప్రతిభావంతులైన యువతకు ప్రోత్సాహకాలు, గ్రంథాలయ సామాగ్రి అందజేత

"ఈ నెల 14న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు జరిగే పోలింగ్లో ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి" అని ఆప్యాయంగా కోరారు.తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి శిరస్సువంచి కృతజ్ఞతలు తెలిపారు.

## పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టకపోతే ఎంపీలకు ఖబర్దార్ : బీసీ పొలిటికల్ ఫ్రంట్




హైదరాబాద్, డిసెంబర్ 10, (నగర నిజం): పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమై పది రోజులు గడిచినా 42% బీసీ రిజర్వేషన్స్ బిల్లుపై తెలంగాణ ఎంపీలు నోరు మెదపడం లేదని బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఛైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్ తీవ్రంగా ప్రశ్నించారు. చిక్కడపల్లిలో ఫ్రంట్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రెండు సంవత్సరాల విజయోత్సవాలు, తెలంగాణ రైజింగ్ సమ్మిట్లపై చూపిన చిత్తశుద్ధి బీసీ రిజర్వేషన్ల విషయంలో కనిపించకపోవడం విచారకరమని బాలరాజ్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. 42% రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు ఏ మేర నమ్మదగ్గవో ఇప్పటికైనా ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ హక్కుల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం పాలైందని విమర్శించిన ఆయన, వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్ల అంశాన్ని డిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు.

- **బీసీ పొలిటికల్ ఫ్రంట్ ప్రధాన డిమాండ్లు:**

1. పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల బిల్లును వెంటనే ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్లో చేర్చాలి. 2. విద్య, ఉద్యోగాల్లో బీసీలకు రావలసిన వాటాను తక్షణమే అమలు చేయాలి. 3. బీసీలపై అమలులో ఉన్న క్రీమి లేయర్ విధానాన్ని ఎత్తివేయాలి. 4. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. 5. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలి.6. మహిళా బిల్లులో బీసీ మహిళలకు కోటా ఎంత అనే విషయంలో స్పష్టత ఇవ్వాలి. 7.ఎస్సీ, ఎస్టీలా బీసీ అట్రాసిటీ చట్టం తీసుకురావాలి. 8 కేంద్ర ప్రభుత్వం వెంటనే కుల జనగణన నిర్వహించాలి.9. బీసీ కుల వృత్తుల ఆధునీకరణకు బీసీ సబ్ ప్లాన్ కింద ?1.50 లక్షల కోట్లు కేటాయించాలి. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ వైస్ చైర్మన్ దుర్గయ్య గౌడ్, రాష్ట్ర కన్వీనర్లు అయిలి వెంకన్న గౌడ్, బైరూ శేఖర్, ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్ మరియు పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చేగూర్ గ్రామ యువ నాయకుడు  పిలిస్తే పలికే నాయకుడు గుర్తు కత్తెర గుర్తుకు ఓటేసి  బిఆర్ఎస్  అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్








షాద్ నగర్, 10 డిసెంబర్ (నగర నిజం) :చేగూర్ గ్రామంలోని ప్రజలను ఆశీర్వదించాలని కోరుతూ, సర్పంచ్ పదవికి కత్తెర గుర్తుతో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆపదలో %-% సాపదలో అండగా ఉంటానని, పాలకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.గ్రామంలో కనీస వసతులు, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా అవతరిస్తానని పేర్కొన్నారు. గ్రామంలో ప్రతి గల్లీవాడలో అవసరమైన వసతుల పురోగతికి ప్రత్యేక దృష్టి పెడతానని చెప్పారు.విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో యువతకు తోడ్పడతానని, వృత్తి విద్య శిక్షణలు, క్రీడలలో అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అంగన్వాడి భవన నిర్మాణం, ప్రభుత్వం పాఠశాలను మోడల్ స్కూల్గా అభివృద్ధి చేయడం, గ్రంథాలయం ఏర్పాటులో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు.గ్రామంలో వర్షాకాలంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటానని, వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు.అందరు గ్రామ ప్రజలు ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో తనను సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లను బంటారం మల్లేష్ గౌడ్ అభ్యర్థించారు. ప్రచారంలో గ్రామస్థులు, అనేక మంది నాయకులు పాల్గొన్నారు.

# మనసురాబాద్ లోని తాజా ఫ్రెష్ షుగర్ కేన్ జ్యూస్‌లో ఆర్గానిక్ చెరుకు రసం, చెరుకు లభ్యం





ఎల్బీనగర్/నగర నిజం : ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్  నుండి మనసురాబాద్ చౌరస్తా వెళ్లే దారిలో కెపిఎన్ ఫ్రెష్ ఎదురుగా ఉన్న తాజా ఫ్రెష్ షుగర్ కేన్ జ్యూస్ లో ఆర్గానిక్ చెరుకు రసం, చెరుకు విక్రయిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మావద్ద తమ వ్యవసాయ క్షేత్రంలో ఎలాంటి కెమికల్స్ లేకుండా ఆర్గానిక్ గా సేంద్రియ పద్ధతిలో పండించిన చెరుకును, జూసు విక్రయిస్తున్నామని తెలిపారు. లీటర్ బాటిల్ కేవలం 40 రూపాయలు మాత్రమే అని అన్నారు.  చాలా ఫ్రెష్ గా నో ఐస్, నో షుగర్, ఎలాంటి మిశ్రమాలు కలపకుండా స్వచ్ఛమైన చెరుకు రసం అందజేస్తున్నామని అన్నారు. అయితే మా దగ్గర చెరుకు రసం చాలా తీపిగా ఉంటుందని పంచామృతం తాగినట్టే ఉంటుందని తెలిపారు. రానున్న వేసవికాలంలో కూడా మా చెరుకు రసం, చెరుకు లభిస్తాయని అన్నారు. కావున చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఒక్కసారి ఇక్కడకి విచ్చేసి మా చెరుకు రసాన్ని ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు  9676257433 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో ఈనెల 12,13 వ తేదీలలో నిర్వహించే సఖి బజార్ వారి ఎగ్జిబిషన్‌ను సక్సెస్ చేయండి




నాగోల్/నగర నిజం : నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో ఈనెల 12, 13 వ తేదీ లలో సఖి బజార్ వారి  రెండవ వార్షికోత్సవం, క్రిస్మస్, సంక్రాంతి ఎడిషన్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ అనేది ఉంటుంది. అయితే మొదటి రోజు 12వ తేదీన సిని నటి రేణు దేశాయ్ పాల్గొని ఎగ్జిబిషన్ ను ప్రారంభించనున్నారు. ఈ ఎగ్జిబిషన్ లో అన్ని రకాల డ్రెస్సెస్, జ్యువలరీ, హెూమ్ డెక్కర్స్, ఫుట్వేర్, శారీలు, పిల్లలు ఆడుకోవడానికి కిడ్స్ జోన్, ఫుడ్ ఫెస్టివల్, లైవ్ బ్యాండ్ విత్ ఓపెన్ మైక్, మిగతా అన్ని ఐటెంలు ఉంటాయని అన్నారు. కావున ఈ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

# గద్దె రత్న కుమారిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం



బాటసింగారం కొత్తగూడెం, 10 డిసెంబర్ 2025, (నగర నిజం) :బాటసింగారం కొత్తగూడెం గ్రామపంచాయతీ 10వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గద్దె రత్న కుమారిని భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చిన రత్నకుమారి ఇప్పటివరకు అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొని గ్రామస్థుల విశ్వాసాన్ని పొందింది. రాష్ట్రంలో ఎక్కడైనా మహిళలకు సమస్యలు తలెత్తినప్పుడు ఆర్థికంగా చేయూతనిస్తూ తమ వంతు సహాయం అందించడం ఆమె ప్రత్యేకత.మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను అవలంభించే రత్న కుమారి చిన్నప్పటి నుండి ఎన్నో కష్టాలు అనుభవించినా ధైర్యంగా నిలబడి పోరాట పటిమను పెంచుకుంది. తండ్రి పూల గురువయ్య, తల్లి సుక్కమ్మ కూతురైన రత్న చిన్న వయసులో వివాహం, ఆపై భర్త మరణం, కొడుకు మృతి వంటి విషాదాలను అధిగమించి గ్రామంలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించింది. వృత్తిరీత్యా టైలర్‌గా పనిచేస్తూ కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ గ్రామస్తులతో సత్సంబంధాలు కొనసాగిస్తోంది.రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలిగాసభా, పార్లమెంటు ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థుల తరఫున కృషి చేసి ప్రచారంలో సక్రియంగా పాల్గొన్న రత్నకుమారి, కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంలో కూడా తన వంతు పాత్ర పోషించినది. హ్యూమన్ రైట్స్ రంగంలో మహిళలకు ఎలాంటి సమస్య వచ్చినా వారికి అండగా నిలబడటం రత్నకుమారి ప్రజాసేవా ధోరణిని ప్రతిబింబిస్తోంది.సర్పంచి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ గ్రామ పార్టీల మద్దతు లభించకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన రత్నకుమారి లి'ఓటు తను వేసుకోవాలి, ఓటు అమ్ముకోవద్దు'లి అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది. పారదర్శకత, సేవ, నిబద్ధత తన ఒక్కటే లక్ష్యమని చెబుతోంది.కావున బాటసింగారం కొత్తగూడెం గ్రామపంచాయతీ 10వ వార్డు అభ్యర్థి గద్దె రత్న కుమారికి లిలిగౌను గుర్తులిలిపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.




# పెద్ద షాపూర్‌లో ద్విముఖ పోటీ





**నువ్వా నేనా అన్నట్లుగా తలపడుతున్న దేవులపల్లి సునీత గౌడ్, చెక్కల స్పందన ముదిరాజ్**

**కత్తెరకు ఓటేస్తారా.... ఉంగరానికి జై కొడతారా...?**

**ఓటరు తీర్పు పై సర్వత్రా ఉత్కంఠ**

**నేడే ఓటరు తీర్పు**

రాజేంద్రనగర్,డిసెంబర్ 10(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ సర్పంచ్ పదవికి ద్విముఖ పోటీ నెలకొంది. సర్పంచ్ పదవి కోసం పోటీపడుతున్న దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్, చెక్కల స్పందన చంద్రశేఖర్ ముదిరాజ్ నువ్వా నేనా అన్నట్లుగా తలపడుతున్నారు. ఇద్దరు నేతలు హేమా హేమీలు కావడంతో పెద్ద షాపూర్ లో పోటీ వసవత్తరంగా మారింది. మరోవైపు హెూరాహెూరి పోరులో ఓటర్లు ఎవరికి పట్టం కడతారు అన్నది ఉత్కంఠ భరితంగా మారింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ సర్పంచ్ పదవి ఈసారి బీసీ మహిళలకు కేటాయించారు. ఇక్కడ ప్రస్తుతం బీఆర్ఎస్ నేత శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ కుమారుడు చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ సిట్టింగ్ సర్పంచ్ గా ఉన్నారు. అయితే చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ ఇంతకుముందు కొంతకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగడంతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ సర్పంచ్ పదవిపై ఆశలు పెంచుకున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ వచ్చిన చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ కుటుంబం ఇటీవల అనూహ్య రీతిలో గులాబీ గూటికి చేరారు. ఈ తరుణంలోసర్పంచ్ పదవి కోసం అటు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, ఇటు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ కుటుంబాలు పోటీపడ్డాయి.ఇద్దరు నేతలు ఒకే పార్టీకి చెందిన వారు కావడం, సర్పంచ్ సీటును వదులుకోవడానికి ఎవరూ సిద్ధపడకపోవడంతో గులాబీ నేతల మధ్యన పోటీ నెలకొంది. దీంతో సర్పంచ్ పదవిని ఆశించిన గులాబీ నేత మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ తాను కూడా అనూహ్య రీతిలో పార్టీ ఫిరాయించారు. ఈ మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో ఆయన హస్తం గూటికి చేరారు.ఈ నేపథ్యంలో మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ సతీమణి చెక్కల స్పందన ను సర్పంచ్ పదవికి బరిలో దింపగా.... అటు కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ తన సతీమణి దేవులపల్లి సునీత గౌడ్ ను రంగంలో దింపారు. సర్పంచ్ పదవికి పోటీపడుతున్న చెక్కల స్పందన చంద్రశేఖర్ ముదిరాజ్ కు ఉంగరం గుర్తు రాగా....దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ కు కత్తెర గుర్తును కేటాయించారు ఎన్నికల అధికారులు.అయితే పెద్ద షాపూర్ సర్పంచ్ పదవి కోసం మొత్తం నలుగురు అభ్యర్థులు బరిలో నిలిచినప్పటికీ ప్రధాన పోటీ మాత్రం అటు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ కోడలు చెక్కల స్పందన చంద్రశేఖర్ ముదిరాజ్, ఇటు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ సతీమణి దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ మధ్యనే నెలకొందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సర్పంచ్ పదవిని దక్కించుకొని గ్రామంలో పట్టు నిలుపుకోవాలని ఇటు చెక్కలు ఎల్లయ్య ముదిరాజ్, అటు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ ఎత్తుకు పై ఎత్తులు వేశారు. ఈ మేరకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో హెూరాహెూరీగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వచ్చారు.ఓటర్లను ఆకట్టుకోవడానికి ఇద్దరు నేతలు సర్వశక్తులు ఒడ్డారు. సర్పంచ్ సీటు కైవసం చేసుకోవడానికి వ్యూహ ప్రతి వ్యూహాలతో చాప కింద నీరులా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మరోవైపు సర్పంచ్ పదవి కోసం పోటీ పడుతున్న నేతలు హేమా హేమీలు కావడంతో పెద్ద షాపూర్ ఎన్నికపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ప్రచార పర్వానికి తెరపడిన నేపథ్యంలో గురువారం నాడు ఓటర్లు తీర్పు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో పెద్ద షాపూర్ ఓటర్లు ఎవరికి జై కొడతారన్నది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.




Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE